క్లుప్తంగా

నేడు గుళ్లపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం

చెరుకుపల్లి: గుళ్లపల్లి గ్రామంలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్ తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు హాజరు కావాలని కోరారు.

బండ్లమ్మ ఆలయ వార్షికోత్సవం



పిట్టలవానిపాలెం: పిట్టలవానిపాలెంలోని బండ్లమ్మ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా అర్చనలు, అభిషేకాలు జరిపించి ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఉంచి గ్రామోత్సవం జరిపించారు. భక్తులు పసుపు, కుంకుమ, వేపాకులు కలిపిన నీటితో అమ్మవారి వాహనానికి వారబోసి హారతులిచ్చి కొబ్బరి కాయలు కొట్టి మొక్కుబడులు తీర్చుకున్నారు.

చందోలులో హరిద్ర శృంగార్చన



పిట్టలవానిపాలెం: చందోలులోని బగళాముఖి అమ్మవారి ఆలయంలో శుక్రవారం హరిద్ర శృంగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి మాట్లాడుతూ బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం చందోలులోని బగళాముఖి అమ్మవారి ఆలయంలో ప్రతి శుక్రవారం వివాహం కాని మగపిల్లలకు త్వరగా పెళ్లి అయ్యేందుకు ప్రత్యేకంగా పసుపు కొమ్ములతో హరిద్ర శృంగార్చన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మోదుగుల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వేసవి దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు



రేపల్లె రూరల్: పాదచారులు, ప్రయాణికుల వేసవి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం చేస్తాయని తహసీల్దార్ డి.మల్లికార్జునరావు చెప్పారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్ వీర వసంతరావు, వీఆర్వోలు, వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ల రికవరీ.. బాధితులకు అందజేత



భట్టిప్రోలు: ఇటీవల సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు వాటిని రికవరీ చేసి పోలీసులు శుక్రవారం అందజేశారు. ఎస్‌ఐ అంబటి చంద్రశేఖర్ మాట్లాడుతూ రూ.40వేల విలువైన రెండు ఫోన్లను రికవరీ చేసి అందించామని వివరించారు. ఫోన్ల రికవరీ కోసం చాకచక్యంగా పనిచేసిన కానిస్టేబుళ్లు విజయ్, బి.అనిల్, బి.రవిని ఎస్‌ఐ అభినందించారు.

ఖాజీపాలెంలో గ్రామ సభ



పిట్టలవానిపాలెం: ఖాజీపాలెం గ్రామంలో సర్పంచ్ కుంతం అనూష అధ్యక్షతన శుక్రవారం గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు సమస్యలు వివరించారు. తాగునీటి ఇబ్బందుల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి బాపట్ల జిల్లా అధ్యక్షులు శరత్‌బాబు, కూసంపూడి దేవేంద్ర రాజు, మెండు మహేంద్రభాస్కర్‌రావు, మద్దాల డేవిడ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితోనే సంక్షేమ పాలన

- ఎమ్మెల్యే కోన రఘుపతి
- వాడవాడలా అంబేడ్కర్ జయంత్యుత్సవం
- రాజ్యాంగకర్తకు జన నివాళి

బాపట్ల/కర్లపాలెం/నిజాంపట్నం/బాపట్ల అర్బన్/చెరుకుపల్లి/రేపల్లె/పిట్టలవానిపాలెం/భట్టిప్రోలు: బాపట్ల, వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంత్యుత్సవం శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. వాడవాడలా ప్రజలు రాజ్యాంగకర్తకు జేజేలు పలికారు. జై భీమ్ అంటూ నినదించారు. అంబేడ్కర్ స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతోందని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి చెప్పారు. అంబేడ్కర్ జయంత్యుత్సవం సందర్భంగా బాపట్లలో భారీ ప్రదర్శన జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో కోన రఘుపతి మాట్లాడుతూ అంబేడ్కర్ గొప్పదనాన్ని కీర్తించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, దొంతిబోయిన సీతారామిరెడ్డి, నాయకులు కాగిత సుధీర్ బాబు, షేక్ సయ్యద్ పీర్, వడ్డిముక్కల డేవిడ్, గేరా మణిభూషణ్, ఇనగలూరి మాల్యాద్రి, జోగి రాజా, గొర్రుముచ్చు పుష్పరాజ్యం, చింతల రాజశేఖర్, వెంకటేశ్వర్లు, నర్రావుల వెంకట్రావు, శాయిల మురళి, మండే విజయ్‌కుమార్, బడుగు ప్రకాశ్, వడ్డిముక్కల శ్యామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

☛ కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం పంచాయతీ యారంవారిపాలెంలో గ్రామస్తులు కొత్తగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కోన ఆవిష్కరించారు. తొలుత కోన రఘుపతి కర్లపాలెం ఐలాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ యువజన సేవా సమాఖ్య గౌరవ అధ్యక్షుడు మందపాటి పరమానందకుమార్, అధ్యక్షుడు పేరలి ధనుంజయ్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షు దొంతిబోయిన సీతారామిరెడ్డి, ఎంపీపీ యారం వనజ, జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీలు పందరబోయిన సుబ్బారావు, కాగిత బుల్లియ్య పాల్గొన్నారు.

☛ నిజాంపట్నం మండలం అడవులదీవి జెడ్పీ హైస్కూల్లో డీసీఎంఎస్ చైర్‌పర్సన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంత్యుత్సవం జరిగింది. జెడ్పీహైస్కూల్లో పూర్వవిద్యార్థి, అలహాబాద్ అగ్రికల్చర్ యూనివర్సిటీ డీన్ బడుగు దేవరాజ్ జ్ఞాపకార్థం ఆయన సోదరుడు ఐపీఎస్ బీడీ పాల్సన్ విద్యార్థులకు అంబేడ్కర్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. యార్లగడ్డ భాగ్యలక్ష్మి విజేతలకు బహుమతులు అందించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన 150 ప్లేట్లను పాఠశాల పూర్వవిద్యార్థి గాదె విజయ కుమార్ చేతుల మీదుగా అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాచర్ల మోహన్‌రావు, సర్పంచ్ శౌంతి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు యార్లగడ్డ మదన్‌మోహన్, పాఠశాల కమిటీ చైర్మన్ యార్లగడ్డ రమేష్ పాల్గొన్నారు.



కర్లపాలెం మండలం యారంవారిపాలెంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోన రఘుపతి

☛ బాపట్ల ఎస్‌బీఐలో అంబేడ్కర్ జయంత్యుత్సవం నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ వాసిఫ్ ఖాన్ పూలమాల వేశారు.

☛ చెరుకుపల్లిలో వైఎస్సార్ సీపీ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంత్యుత్సవం నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పైనం ఏడుకొండలరెడ్డి, నాయకులు దొంతిబోయిన వెంకటేశ్వరరెడ్డి, కామినేని కోటేశ్వరరావు, తురిమెళ్ల శ్రీధర్, చెన్ను కోటేశ్వరరావు పాల్గొన్నారు.

☛ రేపల్లె వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంత్యుత్సవం నిర్వహించారు. భారీ కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, మహిళా కన్వీనర్ కొత్తపల్లి శ్రీవాణి, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త పాల్గొన్నారు. రేపల్లె పట్టణంలోని మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తాలూకా సెంటర్లోని అంబేడ్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సంఘ అధ్యక్షులు దర్శి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. ఆర్డీఓ జగన్నాథం పార్థసారథి ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయంతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అంబేడ్కర్ జయంత్యుత్సవాలు జరిగాయి.

☛ పిట్టలవానిపాలెం మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ బహుళార్థ సేవాసమితి అధ్యక్షులు కంచర్ల అవినాష్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీసెల్ నాయకులు మండే విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంత్యుత్సవం నిర్వహించారు. స్వీట్లు పంచిపెట్టారు. చందోలు పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రాజశేఖర్, ఖాజీపాలెంలో సర్పంచ్ కుంతం అనూష ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంత్యుత్సవం జరిగింది.

☛ భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. పెదపులివర్రులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ లలిత కుమారితోపాటు పలువురు పాల్గొన్నారు. భట్టిప్రోలు అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ దారా రవి కిరణ్మయి, ఉప సర్పంచ్ బూర్లె రామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పలు పంచాయతీల్లో జరిగిన అంబేడ్కర్ జయంత్యుత్సవాల్లో వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు. చుండూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.కనకదుర్గ అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేశారు.

☛ బాపట్ల మండలం ముత్తాయపాలెంలో అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ ఉత్సాహంగా జరిగింది. బహుజన కెరటాలు వ్యవస్థాపకుడు పల్నాటి శ్రీరాములు, పాస్టర్ లూథర్ పాల్ పాల్గొన్నారు. వడ్డిముక్కల డేవిడ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.

☛ కొల్లూరు మండలంలోని గ్రామాల్లో అంబేడ్కర్ జయంత్యుత్సవం వైభవంగా జరిగింది. పలుచోట్ల మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు బుల్లా నవరత్నం, బావిరెడ్డి వెంకట్రామయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు సూర్యదేవర రామకృష్ణ, అయిల సుబ్బారావు, ఘంట శివరంగారావు, కమ్మెల సాంబశివరావు, నర్ర బుల్లిబాబు, చిలకా ప్రకాశం, కూచిపూడి మోషే, రమేష్, మేకతోటి ఏలియ్య, తోడేటి రత్నాకర్, కనపర్తి మోహన్, బారెడ్డి సుబ్బారెడ్డి, బొర్ర నాగేశ్వరరావు, సతీష్ పాల్గొన్నారు.

☛ వేమూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యల్లమాటి మోహన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంత్యుత్సవం జరిగింది. జెడ్పీటీసీ గాజుల హేమలత, సొసైటీ అధ్యక్షులు గాజుల బాను ప్రకాశ్, ఇన్‌చార్జ్ ఎంపీడీ సునీత పాల్గొన్నారు.

☛ వేమూరు దళితవాడలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మేరుగ చందన్ నాగ్, జెడ్పీటీసీ గాజుల హేమలత, మార్కెట్ యార్డు చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, సర్పంచ్ సజ్జా లక్ష్మీ తిరుపతమ్మ, ఉప సర్పంచ్ తలతోటి ప్రదీప్, దున్నా మేరీసుబాబు, కో–ఆప్షన్ మెంబరు తలతోటి సువర్ణరావు పాల్గొన్నారు.



బాపట్లలో జరిగిన ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మెల్యే కోన రఘుపతి

☛ నగరం సెంటర్లో అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ మాన్యం నాగమణి, సర్పంచ్‌లు ఇంకొల్లు రామకృష్ణ, చందోలు దేవదాసు, ఎంపీటీసీ ఉప్పాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

☛ రేపల్లె మండలం పిటార్లంకలో వైఎస్సార్ సీపీ రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్యబాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంత్యుత్సవం నిర్వహించారు. ఎస్‌ఐ శివప్రసాద్, వైఎస్సార్ సీపీ గ్రామ ఇన్‌చార్జి తోట రాంబాబు, ఉపసర్పంచ్ తానంకి కోటేశ్వరరావు, కమతం బ్రహ్మారావు పాల్గొన్నారు.

☛ చుండూరులో జెడ్పీటీసీ దాట్ల సౌజన్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంత్యుత్సవం నిర్వహించారు. సర్పంచ్ పందిపాటి ఏసు, ఎంపీటీసీ అమర్తలూరుప్రవీన్ గాదె శివరామ కృష్ణా రెడ్డి, ఉప సర్పంచ్ విప్పల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

☛ **పెసర్లంకలో ఉచిత మెగా వైద్యశిబిరం**

భట్టిప్రోలు: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పెసర్లంక దేవభక్తునికోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ కైతేపల్లి షాలేమ్ రాజు, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్యతో కలసి ప్రారంభించారు. ఈ శిబిరంలో 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.



కొల్లూరులో ప్రదర్శన



నిజాపట్నం మండలం అడవులదీవి జెడ్పీ హైస్కూల్లో డీసీఎంఎస్ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో..



వేమూరు దళితవాడలో పాల్గొన్న చందన్ నాగ్



చెరుకుపల్లిలో..



రేపల్లెలో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ తదితరులు



భట్టిప్రోలు మండలం పెదపులివర్రులో..



బాపట్ల మండలం చింతావారిపాలెంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

మా నమ్మకం జగనన్నే

- ఇంటింటా జన నినాదం
- ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్
- గడప గడపలో వైఎస్సార్ సీపీ నేతలకు ఘన స్వాగతం

భట్టిప్రోలు/రేపల్లె/చెరుకుపల్లి/కర్లపాలెం/వేమూరు/పిట్టలవానిపాలెం: వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజకవర్గాల్లో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఇంటింటా వైఎస్సార్ సీపీ నేతలకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మా నమ్మకం, ధైర్యం జగనన్నే అంటూ నినదించారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు(చినబుజ్జి) ఆధ్వర్యంలో శుక్రవారం పలు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. భట్టిప్రోలు–1, 2 సచివాలయాల పరిధిలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, ఎంపీటీసీ సభ్యురాలు కొతరపు పద్మావతి, వేల్పూరి బాలసుబ్రహ్మణ్యం(చిన్నారి), కుక్కల వీరరాఘవయ్య(పండు), తలకొల యలమంద, షేక్ అబ్దుల్ కరీమ్, పెరికల శ్యామ్, వేల్పూరి నాగేశ్వరరావు, కుక్కల వెంకట్రామయ్య, దాసరి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు. ఓలేరు సచివాలయ పరిధిలో సర్పంచ్ మేరుగ రంగారావు, ఎంపీటీసీ సభ్యురాలు నీలా సాంబమ్మ, కన్వీనర్లు పరుచూరి వేణు, ఉన్నవ చంద్రశేఖరరావు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. పల్లెకోన సచివాలయ పరిధిలో జరిగిన కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శేరు శ్రీనివాసరావు, పల్లెకోన, రాచూరు సర్పంచులు బొల్లెద్దు రాజమ్మ ప్రతాప్, జయవరపు రాధాకృష్ణమూర్తి, ఎంపీటీసీ సభ్యులు దున్నా తిరుపతిబాబు, మాజీ సర్పంచ్ మండవ రామకోటేశ్వరరావు పాల్గొన్నారు. తాతావారిపాలెంలో ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ పడమట శ్రీనివాసరావు, నేతలు పడమట సాయి, వాకా అంకబాబు ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి వివరించారు.



భట్టిప్రోలులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి

- రేపల్లె పట్టణంలోని 12వ వార్డులో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కొమ్మూరి వీరబ్రహ్మేంద్రస్వామి, కౌన్సిలర్ మీసాల మణిశ్రీ, 24వ వార్డులో రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బేతపూడి వెంకట మహాలక్ష్మి, కౌన్సిలర్ కోటేశ్వరరావు వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఉప్పూడిలో సర్పంచ్ గుజ్జర్లమూడి విజయబేబి, మోర్లవారిపాలెంలో సర్పంచ్ లక్ష్మీ తిరుపతమ్మ తదితరులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు.
- చెరుకుపల్లి సచివాలయం –2 పరిధిలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ ఎల్లెల రవికిరణ్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ నాగుల నరసింహారావు, ఏమినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



పిట్టలవానిపాలెం మండలం అలకాపురంలో..

- కర్లపాలెం మండలం పెదపులుగువారిపాలెంలో సర్పంచ్ అక్కల శ్రీనివాసరెడ్డి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. గణపవరం, దుండివారిపాలెం, ఏట్రవారిపాలెం, పాతనందాయపాలెం, కర్లపాలెం, సమ్మెటవారిపాలెం గ్రామాల్లోనూ వైఎస్సార్ సీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.
- వేమూరు మండలం పెరవలిలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్, గ్రామ సర్పంచ్ దాది వెంకట లక్ష్మీ రాజ్యం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దాది సుబ్బారావు, ఎంపీటీసీ దాది రజని కుమారి, పట్టెల రంగబాబు పాల్గొన్నారు.
- పిట్టలవానిపాలెం మండలం అలకాపురంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు మండే విజయ్‌కుమార్, గ్రామ సర్పంచ్ మంతెన గంగరాజు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



వేమూరు మండలం పెరవలిలో..



రేపల్లె 24వవార్డులో..



కర్లపాలెం మండలం పెదపులుగువారిపాలెంలో..

అగ్నిప్రమాదాలపై అవగాహన అవసరం

బాపట్ల అగ్నిమాపక శాఖ అధికారి వెంకటేశ్వరరావు



బాపట్లలో అగ్నిప్రమాదాలపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారులు



రేపల్లెలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అగ్నిమాపకశాఖ అధికారి సాంబశివరావు

బాపట్లటౌన్/రేపల్లె రూరల్ : అగ్నిప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అగ్నిమాపక శాఖాధికారి యార్లగడ్డ వెంకటేశ్వరరావు చెప్పారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఆ శాఖ కార్యాలయంలో మహిళలకు అవగాహన కల్పించారు. తొలుత ప్రమాదాల నివారణ జాగ్రత్తలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. బాపట్ల అగ్నిమాపక శాఖ అధికారి వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల విశిష్టతను వివరించారు. మహిళలు వంట చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్యాస్ లీకైనప్పుడు చేపట్టాల్సిన రక్షణ చర్యల గురించి వివరించారు.

- రేపల్లె అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. అగ్నిమాపకశాఖ అధికారి సాంబశివరావు కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత విధులలో అసువులు బాసిన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పించారు.